బీఆర్ఎస్ నాయకుడి ముందస్తు అరెస్టు

భానుప్రసాద్‌ను అరెస్టు చేసిన పోలీసులు

కామారెడ్డి, మార్చి 22 : ఛలో అసెంబ్లీ ముట్టడికి శనివారం పిలుపు నివ్వడంతో జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు చెలిమెల భాను ప్రసాద్‌ను పోలీసులు ఉదయం తెల్లవారుజామున 4 గంటలకు అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. బీఆర్ఎస్ తరపున ఎలాంటి నిరసన కార్యక్రమాలు లేవని చెప్పినా పోలీసులు అకారణం గా అరెస్టు చేశారని భాను ప్రసాద్ తెలిపారు.

నర్సరీ, పల్లె ప్రకృతివనం పరిశీలన

బాన్సువాడ రూరల్, మార్చి 22 : మండలంలోని నాగారం గ్రామంలో డీఎల్పీవో సత్యనారాయణరెడ్డి, ఎంపీడీవో బషీరుద్దీన్ శనివారం పర్యటించారు. గ్రామంలోని నర్సరీ, పల్లెప్రకృతివనం, వైకుంఠధామాన్ని పరిశీలించారు. గ్రామంలో చేపట్టిన ఉపాధిహామీ పథకంపై ఆరా తీశారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని నీటి ఎద్దడి తలెత్తకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి నవీన్‌గౌడ్‌కు సూచించారు. పన్ను వందశాతం వసూలు చేయాలన్నారు.

రాజీవ్ యువ వికాస్ పథకాన్ని వర్తింపజేయాలి

ఓఎస్‌డీ విద్యాసాగర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఐక్యవేదిక ప్రతినిధులు

కామారెడ్డి, మార్చి 22 : అగ్రవర్ణ పేద కుటుంబాల నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాస్ పథకాన్ని వర్తింపజేయాలని కోరుతూ రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఓఎస్‌డీ విద్యాసాగర్‌ను శనివారం కలిసి ఐక్యవేదిక ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రెడ్డి ఐక్యవేదిక స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి, కోశాధికారి గుర్రం పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

బీబీపేట్, మార్చి 22 : మండల కేంద్రంతోపాటు శివారు రాంరెడ్డిపల్లి, యాడారం, మల్కాపూర్ గ్రామాల్లో మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్, ఎంపీడీవో పూర్ణ చంద్రదోయకుమార్ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా బీబీపేట ఎంపీడీవో కార్యాలయం పక్కన ఇందిరమ్మ మోడల్ హౌస్, శివారు రాంరెడ్డిపల్లిలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు వేయడం, యాడారంలో నర్సరీతోపాటు పలు వార్డుల్లో పారిశుద్ధ్య పనులు, మల్కాపూర్‌లో సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఆయన వెంట ఆయా గ్రామా పంచాయతీల కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Banswada Branch,** Dist. Kamareddy agreed to accord Loan to **Bilquis Begum W/o Syed Aseef Miya,** Age 27 Yrs, Occ:Business, R/o H.No.2-16, Gandhari (V&M), Kamareddy (Dist) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(05) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.
Hence this notice

SCHEDULE OF THE PROPERTY

That the Plot No.5 (Towards Eastern side) comprised under Sy No.105 & 106 admeasuring North to South 40'-0", East to West 22'-6" total 900 Sq.Fts equal to 100.00 Sq.Yds equal to 83.61 Sq.Mtrs situated at near to H.No.1-34, Sarvapoor Village of Gandhari Mandal, Kamareddy District, Old Gram Panchayat Gouraram Kalan, New Sarvapoor, under the jurisdiction of Regn.Sub Dist Yellareddy and Dist.Regn.Nizamabad.
Bounded as below: North:Open Plot No.6, **South:** 30'-0" Wide road **East:** Open Plot No.4 **West:** Western Portion Open plot No.5 under purchase by Syed Qamar Sulthana

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad, Cell:9848094409

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Banswada Branch, Dist. Kamareddy** agreed to accord Loan to **Apasiwar Ramulu** S/o Apsiwar Siddiram, Age 43 Yrs, Occ:Business, R/o H.No.1-07, Pedda Edgi (V) Jukkal (M), Kamareddy (Dist) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(05) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.
Hence this notice

SCHEDULE OF THE PROPERTY

That the Existing Open Place lies in Survey No.19/C/1/1 admeasuring 1089 Sq.Yds equal to 910.87 Sq.Mtrs situated at Jukkal Village and Jukkal Mandal Kamareddy District, within the limits of Gram Panchayat Jukkal, under the jurisdiction of Regn.Sub Dist Bichkunda and Dist.Regn.Nizamabad.
Bounded as below: East : Jukkal – Edgi Road, **West :** Government Land, **North :** Land of Vaidynath S/o Khandu, **South :** Land of Raghunath S/o Khandu
Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad, Cell:9848094409

సబ్ స్టేషన్‌లో వేధిస్తున్న నీటి కొరత

- ఏడాదిగా పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, ఎర్తింగ్‌కు కరువైన నీరు
- సిబ్బందికి దప్పికతోపాటు కాలకృత్యాలకూ తిప్పలే..
- ఎండిపోతున్న ఏపుగా పెరిగిన చెట్లు
- పట్టించుకోని ట్రాన్స్‌కో అధికారులు

ఏడాదిగా బోరు నుంచి బయటికి తీసి పక్కన పెట్టిన మోటరు

నీరులేక ఎండిపోతున్న చెట్టు

నాగిరెడ్డిపేట, మార్చి 22 : చీనూర్ సబ్‌స్టేషన్‌లో ఏడాది కాలంగా నీటి కొరత నెలకొన్నది. విలువైన పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, ఎర్తింగ్, బ్రేకర్లకు నీరు లేక లో వోల్టేజీతో మోటర్లు కాలిపోతున్నాయి. విలువైన చెట్లు నిలువున ఎండిపోతున్నాయి. సిబ్బందికి సైతం తాగేందుకు గుక్కెడు నీరు దొరకడం లేదు. కాలకృత్యాలకు సైతం ఇంటి నుంచి నీరు తెచ్చుకొనే దుస్థితి నెలకొన్నది. చీనూర్ శివారులో 2016లో అప్పటి తెలంగాణ ప్రభుత్వం రూ. కోట్లు వెచ్చించి నూతనంగా సబ్‌స్టేషన్ నిర్మించింది. రక్షణ కంచె, బోరు మోటరు, పరిసరాలు ఆహ్లాదంగా ఉండేందుకు చెట్లను పెంచి సంరక్షించారు. ఏడాది క్రితం బోరు బావి అడుగంటడంతో.. నీరు లేక మోటరును బయటికి తీసి వదిలేశారు. పలు మార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకోలేదు. తరచు ఎర్తింగ్, పవర్ ట్రాన్స్‌ఫార్మర్లకు నీటిని పట్టాల్సి ఉండగా.. రెండేండ్లుగా వాటికి చుక్కనీరు పట్టేవారు లేకుండా పోయారు. దీంతో వాటి నుంచి పొగలు వస్తున్నాయి. లోవోల్టేజ్‌తో ఇబ్బందులు ఏర్పడుతున్నట్లు రైతులు చెబుతున్నారు. వాటితోపాటు ఏపుగా పెరిగిన చెట్లు నిలువునా ఎండిపోతున్నాయి. నిత్యం పర్యవేక్షించాల్సిన అధికారులు కనీసం కన్నెత్తి చూడడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ట్రాన్స్‌కో అధికారులు స్పందించి వెంటనే నూతన బోరుబావిని తవ్వించి నీటి ఇబ్బందులు తొలగించాలని సిబ్బంది కోరుతున్నారు.

సబ్ స్టేషన్‌లో నీరు లేక ఇబ్బందులు

సబ్ స్టేషన్‌లో బోరు మోటరు ఏడాదిగా పని చేయడం లేదు. దీంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, ఎర్తింగ్‌వైర్లకు నీటితో తడపకపోవడంతో.. ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఆవరణంలోని పచ్చని చెట్లు ఎండిపోతున్నాయి. ఆఫీస్‌లో తాగేందుకు నీరు లేదు. సబ్ స్టేషన్‌ను వదిలి బయటికి పోలేక నానా ఇబ్బందులు పడుతున్నాం. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ స్పందించడం లేదు.

- శ్రీనివాస్, జేఎల్ఎం

తైబజార్ వేలం

భిక్కనూరు, మార్చి 22 : భిక్కనూరు గ్రామ తైబజార్ వేలం పూర్తయినట్లు గ్రామ సచివాలయ కార్యనిర్వహణాధికారి మహేశ్‌గౌడ్ తెలిపారు. గ్రామంలో నిర్వహించే వార సంత కోసం పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో రాజ్‌కిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన గజ్జె వేణు రూ.ఐదు లక్షల 10 వేలకు దక్కించుకున్నట్లు తెలిపారు. రోజువారి సంతకు ఆశించిన మేరకు వేలం రాకపోవడంతో ఈ నెల 24వ తేదీకి వాయిదా వేసినట్లు తెలిపారు.

మద్నూర్‌లో..

మద్నూర్, మార్చి 22: మద్నూర్ గ్రామ పంచాయతీలో శనివారం తైబజార్ వేలం నిర్వహించారు. గ్రామానికి చెందిన అవార్ హన్మాండ్లు రూ.17,50,500 దక్కించుకున్నట్లు గ్రామ కార్యదర్శి సందీప్‌కుమార్ తెలిపారు. గత ఏడాదికన్నా రూ.4,39,500 అధికంగా వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

సమయానికి సరుకులు పంపిణీ చేయాలి

మాచారెడ్డి, మార్చి 22 : రేషన్‌దారులకు సరుకులను సమయానికి పంపిణీ చేయాలని తహసీల్దార్ శ్వేత అన్నారు. తహసీల్ కార్యాలయంలో రేషన్ డీలర్లతో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి నెల 1 నుంచి 15వ తేదీలోపు సరుకులు పంపిణీ చేయాలని సూచించారు.

యాప్ ఇన్‌స్టాల్ చేయగానే ఖాతా ఖాళీ

బీబీపేట్, మార్చి 22 : యాప్ ఇన్‌స్టాల్ చేయగానే బ్యాంక్ అకౌంట్‌లో నుంచి డబ్బులు మాయమయ్యాయని ఎస్సై ప్రభాకర్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. బీబీపేటకు చెందిన బి.వెంకటేశ్ సెల్ ఫోన్‌లో గురువారం రాత్రి 8 గంటల సమయంలో విలేజ్ గ్రూపులో పీఎం కిసాన్ యోజన(apk) ఫైల్ వచ్చింది. దానిని ఒపెన్ చేసి డౌన్‌లోడ్ చేశాడు. శుక్రవారం మధ్యాహ్నం మొబైల్ చూడగా సిగ్నల్ రాలేదు.

అదే నంబర్‌తో కొత్త సిమ్‌కార్డు తీసుకొని అన్ని యాప్‌లను ఇన్‌స్టాల్ చేశాడు. శనివారం పెట్రోల్ బంక్‌లో డబ్బులు ఫోన్‌పే చేద్దామని చూడాగా వెంకటేశ్ అకౌంట్‌లో డబ్బులు జీరోగా ఉన్నాయి. వెంటనే బ్యాంక్‌కు వెళ్లి స్టేట్‌మెంట్ చూడగా రూ.1,07,420 కట్ అయ్యాయి. మోసపోయినట్లు గ్రహించి 1930 నంబర్‌కు కాల్ చేశాడు. శనివారం బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మొబైల్ ఫోన్ల అందజేత

బాధితులకు సెల్‌ఫోన్ అందజేస్తున్న పట్టణ సీఐ

కామారెడ్డి/బీబీపేట్(దోమకొండ), మార్చి 22 : జిల్లా కేంద్రంలో రెండు రోజుల క్రితం ఇద్దరు సెల్‌ఫోన్లు పోగొట్టుకున్నారు. వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి సీఈఐఆర్ ద్వారా ట్రేస్ చేసి మొబైల్ ఫోన్లను బాధితులకు పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి శనివారం అందజేశారు. ఫోన్లు పోగొట్టుకున్నా, చోరీకి గురైనా వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. దోమకొండకు చెందిన పద్మ మొబైల్ ఫోన్ నెల క్రితం బస్‌స్టాప్ సమీపంలో పడిపోయింది. వెంటనే దోమకొండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు సీఈఐఆర్ ద్వారా ట్రేస్ చేసి మొబైల్ ఫోన్‌ను బాధితురాలు పద్మకు శనివారం అందజేసినట్లు ఎస్సై స్రవంతి తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

చలి వేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

భిక్కనూరు, మార్చి 22 : మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద స్వేరోస్ ఫౌండర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. కౌసల్య దేవి ఫౌండేషన్ పెద్ద బచ్చగారి జ్ఞానప్రకాశ్‌రెడ్డి ఏర్పాటు చేసిన ద్వార చలివేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్టీఐ ప్రతినిధి రవీందర్, శ్రీధర్‌రెడ్డి, స్వామి, భానుప్రసాద్, వేణు, రాజు, సుధాకర్, భాను పాల్గొన్నారు.

కరువు భత్యం చెల్లించాలి

మాచారెడ్డి, మార్చి 22 : రాష్ట్రంలో పనిచేస్తున్న బీడీ కార్మికులకు ఏప్రిల్ 1 నుంచి కరువు భత్యం చెల్లించాలని తెలంగాణ నూతన బీడీ కార్మికుల సంఘం శివంది సత్యం అన్నారు. మాచారెడ్డిలో శనివారం విలేకరులతో మాట్లాడారు. నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్న ప్రకారం బీడీ కార్మికులకు కరువు భత్యం పెంచి.. వెంటనే యాజమాన్యం చెల్లించాలని కోరారు. కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని అన్నారు.

మున్సిపల్ కార్యాలయం ముట్టడి

బాన్సువాడ, మార్చి 22 : బాన్సువాడ డివిజన్‌లో అక్రమ ఇండ్ల నిర్మాణాలు ఉన్నాయని, వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు మున్సిపల్ కార్యాలయాన్ని శనివారం ముట్టడించి ధర్నా చేపట్టారు. అనంతరం అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, సబ్ కలెక్టర్ కిరణ్మయికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, శంకర్‌గౌడ్, గంగారెడ్డి, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మురుగు కాలువలను శుభ్రం చేయండి

బాన్సువాడ, మార్చి 22 : పట్టణంలోని మురుగు కాలువలను శుభ్రం చేయాలని ఆయా కాలనీ వాసులు కోరుతున్నారు. పట్టణంలోని సంగమేశ్వర కాలనీ, బాన్సువాడ–బోధన్ ప్రధాన రహదారి, సీయూపీఎస్, అర్బత్ తదితర కాలనీల్లో మురుగు కాలువలు శుభ్రం చేయకపోవడంతో దుర్గంధం వెదజల్లుతున్నది. బాన్సువాడ – బోధన్ ప్రధాన రహదారి వెంట నిర్మించిన మురుగు కాలువల్లో వ్యాపారులు చెత్త వేస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. చెత్త పేరుకుపోయి నీరు ప్రవహించడం లేదని ప్రజలు అంటున్నారు. సంగమేశ్వర కాలనీ, అర్బత్, డబుల్‌బెడ్ రూం కాలనీ, తాడ్కోల్ చౌరస్తా ప్రాంతాల్లో మురుగు కాలువలు పూర్తిగా చెత్తతో నిండిపోయాయి. అధికారులు స్పందించి డ్రైనేజీలను శుభ్రం చేయించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

వర్షానికి కుంగిన రోడ్డు..పాఠశాలలోకి చేరిన నీరు

డ్రైనేజీ నిర్మించాలని గ్రామస్తుల ఆందోళన

పోచారంలో కుంగిపోయిన బోధన్– హైదరాబాద్ నూతన రహదారి

నాగిరెడ్డిపేట, మార్చి22: మండలంలోని పోచారం గ్రామంలో నూతన రహదారి శుక్రవారం కురిసిన వర్షానికి కుంగింది. రోడ్డుపక్కన నిలిచిన నీటిని ఒకేసారి వదలడంతో నీరు పాఠశాలలోకి చేరడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. రహదారి కుంగి పలు వాహనాలు గుంతలో పడి ప్రమాదాలు చోటు చేసుకున్నాయన్నారు. విషయాన్ని రహదారి కాంట్రాక్టర్‌కు ఫోన్‌లో ఫిర్యాదు చేశారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న మురగుకాలువను తొలగించి రోడ్డు పనులు చేపట్టారనీ.. తిరిగి డ్రైనేజీలు నిర్మించకపోవడంతో మురుగు నీరు ఎక్కడికక్కడే నిలిచిపోతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడికి చేరుకున్న కాంట్రాక్టర్లతో మాట్లాడారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సైతం ఒకపక్క సగం వరకూ నిర్మించి వదిలివేయడంతో..రైతుల పట్టా భూముల్లోకి చేరుతున్నదని, నీరు ప్రాజెక్టులోకి చేరేవరకు డ్రైనేజీ నిర్మించాలని సూచించారు. లేదా గోపాల్‌పేటలో ఇండ్లలోని మురుగునీటిని అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలో కలిసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లేనిచో రహదారి పనులను నిలిపివేయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కూలీ పనికి వచ్చి ఇల్లు గుళ్ల చేసిన దొంగ

- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

లింగంపేట, మార్చి22: ఇంటి నిర్మాణం కోసం కూలీ పనికి వచ్చిన యువకుడు ఇంట్లో చోరీ చేసి పారిపోయిన ఘటన మండలంలోని నల్లమడుగు గ్రామంలో జరిగింది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుడి కథనం ప్రకారం.. మండలంలోని నల్లమడుగు గ్రామానికి చెందిన ఎట్టం సిద్ధయ్య గ్రామంలో నూతన గృహాన్ని నిర్మిస్తున్నాడు. ఈ నెల 19న మండలంలోని కన్నాపూర్ గ్రామానికి చెందిన గారబోయిన శ్రీకాంత్ ఇసుక మోయడానికి పనికి వస్తానని బతిమిలాడగా ఇంటి యజమాని అంగీకరించాడు. 19న శ్రీకాంత్ రాత్రి రెండు గంటల పాటు ఇసుక మోసి ఇంటి యజమాని సిద్ధయ్యతో కలిసి భోజనం చేశాడు. కుటుంబ సభ్యులు ఇంట్లో లేకపోవడంతో సిద్ధయ్య ఇంటికి తాళం వేసి, తాళాలు పక్కన పెట్టాడు. ఈ విషయాన్ని గుర్తించిన శ్రీకాంత్ మరో రెండు గంటల పాటు ఇసుక మోశాడు. అక్కడే ఉన్న సిద్ధయ్య నిద్రలోకి జారుకోవడంతో అదును చూసిన శ్రీకాంత్ తాళాలు తీసుకుని ఇంట్లోకి చొరబడి బీరువాలో దాచిన రూ.రెండున్నర లక్షలు, రెండు జతల పట్టీలు, సిద్ధయ్య ఫోన్ చోరీ చేశాడు. అదే గ్రామానికి చెందిన శంకరయ్య ఇంటికి వెళ్లి తన భార్యకు సీరియస్‌గా ఉన్నదని ఫోన్ వచ్చిందని, దవాఖానకు వెళ్లడానికి బైక్ ఇవ్వాలని కోరగా, శంకరయ్య బైక్ ఇవ్వడంతో శ్రీకాంత్ పారిపోయాడు. ఈ విషమయై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపాడు. ఎస్‌హెచ్‌వో ప్రకాశ్‌ను వివరణ కోరగా సిద్ధయ్య ఇంట్లో చోరీ జరిగిన విషయం వాస్తవమేనని, బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, నిందితుడి కోసం గాలిస్తున్నామని తెలిపారు.

కూలీల సంఖ్యను పెంచాలి

గాంధారి, మార్చి 22: మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులను గుర్తించడంతోపాటు కూలీల సంఖ్య పెంచాలని మండల ప్రత్యేకాధికారి మురళి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఎంపీడీవో రాజేశ్వర్, ఎంపీవో లక్ష్మీ నారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ దామోదర్, గ్రీడ్ ఏఈ చందర్, ఏపీవో శృతి తదితరులు పాల్గొన్నారు.

నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

నాగిరెడ్డిపేట, మార్చి 22: నీటి సంరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని మాల్తుమ్మెద ఉన్నత పాఠశాల హెచ్ఎం పరమేశ్వర్, బాల వికాస ప్రతినిధి సప్తగిరి అన్నారు. మండలంలోని మాల్తుమ్మెదలో బాల వికాస ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులతో శనివారం ర్యాలీ చేపట్టారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి

లింగంపేట, మార్చి 22: ఇందిరమ్మ గృహాల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో నరేశ్ సూచించారు. మండలంలోని ఎల్లారం గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ గృహాలను శనివారం ఆయన పరిశీలించారు. అధికారుల సూచనల ప్రకారం గృహాలు నిర్మించాలని సూచించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330667-All

BUILDING FOR SALE

★New RCC Building 2BHK ,H:No 4-2-21 built in 484Sq.yard plot for Sale @ 70 Lacs, near :DSP Office, Opp: Vani Vidyanikethan School, Shakar Nagar, Bodhan, Mob: 9960996111. Gulf NRI's , Employees, Business person can contact directly.
NTZ-338564

EAPCET NEET
ONLINE CRASH COURSE
30 days @ Rs 8888/-
TEST SERIES
5 Grand Tests @ 888/-
50% Discount Today
Call: 8645 322 633
Jatadhara Ed Tech

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

50 రోజులైనా.. ఎక్కడిపనులు అక్కడే

- పూర్తి చేయాల్సింది 40 రోజుల్లోనే
- నేటికీ గుంతల వద్దే ఆగిన పనులు

నాగిరెడ్డిపేట మండల పరిషత్ వద్ద నేటికి గుంతల తవ్వకం వద్దే ఉన్న ఇందిరమ్మ మాడల్ హౌస్ భవన నిర్మాణ పనులు

నాగిరెడ్డిపేట, మార్చి22: రాష్ట్రంలో ఇందరమ్మ పథకంలో భాగంగా ప్రతి మండల పరిషత్ కార్యాలయం వద్ద ఇందిరమ్మ మాడల్ హౌస్ నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రూ.5 లక్షల నిధులతో 40 రోజుల్లో మాడల్ హౌస్ నిర్మించాలని అధికారులకు సూచించింది. ఫిబ్రవరి 1న హౌసింగ్ అధికారులు, స్థానిక ఎంపీడీవో ప్రభాకర్ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. నిర్మాణానికి రూ. 5లక్షలు మంజూరైనట్లు చెప్పారు. నిర్మాణాన్ని 40 రోజుల్లో పూర్తి చేసి భవనాన్ని ప్రారంభిస్తామన్నారు. కాని, నేటికీ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయి. నేటికీ పనులు గుంతలు తవ్వడం దశలోనే ఉన్నాయి. దీంతో అధికారుల తీరుపై స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించుకుంటేనే మనుగడ

ఎన్ఎస్ఎస్ వలంటీర్లు నేలపై నీటి ఆవశ్యకతను చాటేలా వేసిన చిత్రం

నాగిరెడ్డిపేట, మార్చి 22: పర్యావరణాన్ని పరిరక్షించుకుంటేనే మానవ మనుగడ సురక్షితంగా ముందుకు సాగుతుందని డీఎల్‌పీవో సురేందర్ అన్నారు. మండలంలోని పోచారం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం వలంటీర్లు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్లాస్టిక్ వాడకం పూర్తిగా నిషేధించాలని, దాని వల్ల కలిగే నష్టాలను వివరించారు. మనిషిని ఉన్నత స్థాయిలో నిలిపేది ఒక్క చదువు మాత్రమేనన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఉన్నత చదువులు చదువుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ప్రపంచ నీటి సంరక్షణ దినోత్సం పురస్కరించుకొని ఎన్ఎస్ఎస్ విద్యార్థులు నీటి ఆవశ్యకతను చాటేలా నేలపై వేసిన వేసిన చిత్రం విద్యార్థులను ఆలోచింపజేసింది. అనంతరం రచ్చబండ వద్ద రైతులతో సమావేశం నిర్వహించి, మట్టి నమూనాల సేకరణ, భూసార పరీక్ష ద్వారా ప్రయోజనాలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విజితాశ్రీనివాస్‌రెడ్డి, ఏరువాక కేంద్రం కో– ఆర్డినేటర్లు అనీల్‌రెడ్డి, రేవంత్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శివాని, ఉపేందర్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

చీనూర్‌ను సందర్శించిన డీఎల్‌పీవో

నాగిరెడ్డిపేట, మార్చి22: మండలంలోని చీనూర్ గ్రామాన్ని డీఎల్‌పీవో సురేందర్ సందర్శించారు. గ్రామంలోని మురుగుకాలువలు, తాగునీటి సౌకర్యాలను పరిశీలించారు. వైకుంఠధామం, పల్లె ప్రకృతివనం, మంకీపుడ్‌కోర్టు, డంప్‌యార్డులను తనిఖీ చేశారు. మంకీ పుడ్‌కోర్టులో పెరిగిన చెట్లను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రపంచ నీటి దినోత్సవం పురస్కరించుకొని ఉపాధి హామీ కూలీలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మొక్కల సంరక్షణకు కృషి చేస్తున్న వాటర్‌మెన్ మరియమ్మను డీఎల్‌పీవో శాలువాతో సన్మానించారు.

విజ్ఞాన విహార యాత్రకు విద్యార్థులు

తెలంగాణ తిరుమలను దర్శించుకున్న విద్యార్థులు

లింగంపేట, మార్చి22: మండలంలోని ఐలాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు శనివారం విజ్ఞాన విహారయాత్రకు తరలివెళ్లినట్లు పాఠశాల హెచ్ఎం దామోదర్ తెలిపారు. ఒక రోజు పర్యటనలో భాగంగా బాసర, నెమ్లి, తెలంగాణ తిరుమల దేవస్థానం, సారంగాపూర్, డిచ్‌పల్లి రామాలయం సందర్శించినట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు సందర్శించిన ఆలయాల విశిష్టతను విద్యార్థులకు వివరించినట్లు తెలిపారు. తరలివెళ్లిన వారిలో ఉపాధ్యాయులు పద్మ, శివానంద, లావణ్య తదితరులు ఉన్నారు.

యువకుడిపై పోక్సో కేసు నమోదు

గాంధారి, మార్చి 22: ప్రేమ పేరుతో బాలికను వేధిస్తున్న యువకుడిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో పోక్సో కేసు నమోదు చేసినట్లు గాంధారి ఎస్సై ఆంజనేయులు శనివారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఓ గ్రామానికి చెందిన 14 ఏండ్ల బాలికను అదే గ్రామానికి చెందిన 24 ఏండ్ల వ్యక్తి ప్రేమిస్తున్నానని, పెండ్లి చేసుకుంటానని వేధిస్తున్నాడు. సదరు బాలిక స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాలిక ఫిర్యాదు మేరకు సదరు వ్యక్తిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్